క్లుప్తంగా

ఆర్డీఓకు వినతి



ఆర్డీఓ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న మసీద్ కమిటీ సభ్యులు

సత్తుపల్లి: సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన మసీద్ కమిటీ సభ్యులు సోమవారం కల్లూరు ఆర్డీఓ సూర్యనారాయణను కలిసి జాన్‌పహాడ్‌దర్గా, ఖబరస్థాన్ సమస్యలపై వివరించారు. ఈ స్థలంలో కార్యకలాపాలను నిర్వహించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఛాంద్‌పాషా, మదీనాపాషా ఉన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు

మధిర: విధి నిర్వహణలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ట్రెయినీ ఐపీఎస్ అవినాష్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా మధిర సీఐ ఒడ్డేపల్లి మురళి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ బాధ్యతలు నిర్వహించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మధిర సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు ఉపకరణాలు వితరణ



మైకు, మైక్రోస్కోప్ అందజేస్తున్న ఏవీ రమణారావు

మధిర: మధిర పట్టణంలోని హరిజనవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు టీవీయం పాఠశాల పూర్వ విద్యార్థి ప్రముఖ శాస్త్రవేత్త ఏవీ రమణారావు విద్యార్థులకు అవసరమైన వస్తువులను సోమవారం వితరణగా అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.విజయ శ్రీ మాట్లాడుతూ.. మధిర ప్రాంతానికి చెందిన పూర్వ విద్యార్థి పాఠశాలకు మైకు, మైక్రోస్కోప్ అందజేశారని, గతంలో కూడా ఆర్వో వాటర్ ప్లాంట్ అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీవీఎం పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి మాధవరపు నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయుడు కొలగాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఏన్కూరు: హకీంపేట్ స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశాలకు స్థానిక గురుకుల విద్యాలయంలో సోమవారం విద్యార్థులు క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 4, 5వ తరగతి చదువుతున్న 88 మంది బాల, బాలికలు పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి దుగ్గిరాల జయరాజు, ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు శైలా, పీడీలు శోభన్, రమేష్, శ్రీరాములు, లక్ష్మణ్, రామారావు, వీరన్న పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ ముత్తమ్మ

ఏన్కూరు: మండలంలోని ఆరికాయలపాడులో రూ.10 లక్షలతో నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్లకు సర్పంచ్ దుగ్గిరాల ముత్తమ్మ సోమవారం శంకుస్థాపన చేశారు. ఉదరపు అప్పారావు ఇంటి నుంచి గోనే రవీందర్‌రెడ్డి ఇంటివరకు రూ.5 లక్షలతో, గంజి నరసింహారావు ఇంటి నుంచి చిలువేరు సుబ్బారావు ఇంటి వరకు రూ.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు హనుమంతు రెడ్డి, పారల నాగేశ్వరరావు, విజయ, సాయమ్మ, కృష్ణయ్య పాల్గొన్నారు.

రేపు ఎంపిక పోటీలు

కల్లూరు: స్పోర్ట్స్ స్కూళ్లలో ప్రవేశానికి ఈనెల 5వ తేదీన మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు పీఈటీ పసుపులేటి వీరరాఘవయ్య తెలిపారు. కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగే ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి జిల్లా స్థాయికి, ఆపై రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. వివరాలకు 94406 69401 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ఆర్థిక సాయంపై ఆశలు..

- వేగవంతంగా దరఖాస్తుల పరిశీలన..
- సిద్ధమవుతున్న అర్హుల జాబితా
- ఎదురు చూస్తున్న లబ్ధిదారులు



మీ సేవాలో దరఖాస్తు చేసుకుంటున్న కుల వృత్తిదారులు (ఫైల్)

సత్తుపల్లిటౌన్: తెలంగాణ ప్రభుత్వం బీసీ వృత్తిదారులను ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో రూ.లక్ష ఆర్థిక సాయం అందిచనున్నట్లు ప్రకటించింది. ఈ పథకానికి బీసీ వృత్తిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. ఈ నెల 6 నుంచి ప్రారంభమైన ప్రక్రియ 20తేదీ వరకు పూర్తయింది. కొందరు ఆన్‌లైన్ చేసే క్రమంలో సైట్ మోరాయించడంతో ఇబ్బందులు పడిన పరిస్థితి దాపురించింది. దీనికి తోడు రెవెన్యూ కార్యాలయాల్లో కుల, ఆదాయ ధ్రువీకరణ దరఖాస్తులు కుప్పలుగా వచ్చి పడటంతో వాటిని విచారించి సర్టిఫికెట్లు ఇవ్వటంలో సిబ్బంది కొరత వల్ల సత్వర జారీకి అవకాశం లేకుండా పోయింది. దీంతో ధ్రువపత్రాలు సకాలంలో అందినవారు మాత్రమే ఈ రుణాలకు దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు నిర్ణీత కాలంలో టీఎస్ ఆన్‌లైన్ బెనిఫిషరీ మేనేజ్‌మెంట్ మోనిటరింగ్ సిస్టంలోకి వచ్చిన దరఖాస్తులనే పరిగణలోకి తీసుకున్నారు. దీంతో దారఖాస్తుదారులు రుణాలు ఎప్పుడిస్తారో నని ఎదురుచూస్తున్నారు.

క్షేత్ర స్థాయిలో విచారణ..

సత్తుపల్లి, మధిర, వైరా మున్సిపాలిటీల పరిధిలోని బీసీ కుల వృత్తిదారుల నుంచి రూ.లక్ష ఆర్థిక సాయం పథకానికి 1,830 దరఖాస్తులు వచ్చాయి. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులో పొందుపర్చిన అంశాలను పరిశీలించి రిమార్కులు రాసి జిల్లా బీసీ కార్పొరేషన్ అధికారులకు పంపిస్తున్నారు. ప్రతీ దరఖాస్తు దారుడిని క్షేత్ర స్థాయిలో వార్డు ఆఫీసర్లు పరిశీలించారు. తుది విచారణ మున్సిపల్ కమిషనర్, మేనేజర్లు నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఎవరి దరఖాస్తులు తిరస్కరించటం లేదని, నిబంధనల ప్రకారం ఉన్నది.. లేనిది.. సరిచూసి పరిశీలనలో తేలిన అంశాలను పేర్కొంటున్నామని అధికారులు తెలిపారు.

వీరికే ప్రాధాన్యత..

అర్హుల ఎంపికలో వృత్తిదారులైన పేదలు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, అత్యంత వెనుకబడిన వర్గాలను పరిగణలోకి తీసుకుంటున్నారు. గడిచిన ఐదేళ్లలో బీసీ కార్పొరేషన్ ద్వారా రూ.50 వేలకు పైగా రుణం పొందిన లబ్ధిదారులు అనర్హులని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో దరఖాస్తుల పరిశీలనను అధికార యంత్రాంగం వేగవంతం చేసింది.

రుణాలు ఎప్పుడోస్తాయోనని..

దరఖాస్తు దారులు బీసీ రుణాలు ఎప్పుడొస్తాయోనని ఎదురు చూస్తున్నారు. దరఖాస్తు దారులందరికీ ఇస్తారా..? లేదా వడబోత ఉంటుందా..? అనే స్పష్టత లేకపోవటంతో అయోమయం చెందుతున్నారు.

మున్సిపాలిటీలు	దరఖాస్తులు
సత్తుపల్లి	468
వైరా	693
మధిర	659

గడువు తేదీ తర్వాత కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పొందిన వారు రూ.లక్ష ఆర్థిక సాయం పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు సైట్ ఎప్పుడు తెరుస్తారోనని నిరీక్షిస్తున్నారు.

పారదర్శకంగా విచారణ..



బీసీ కుల వృత్తిదారుల రుణాల కోసం వచ్చిన దరఖాస్తులను పారదర్శకంగా విచారణ నిర్వహిస్తున్నాం. ఓబీ ఎంఎంఎస్ ద్వారా ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను మాత్రమే పరిగణలోకి తీసుకున్నాం. అర్హుల జాబితాలను సిద్ధం చేస్తున్నాం. బీసీ కార్పొరేషన్‌కు పంపిస్తాం.

– కె.సుజాత, మున్సిపల్ కమిషనర్, సత్తుపల్లి

ఘనంగా గురుపౌర్ణమి

గురుపౌర్ణమి వేడుకలను పలు దేవాలయాల్లో భక్తులు సోమవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసాయిబాబా మందిరాలలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులు బాబాని దర్శించుకుని పూజలు జరుపుకుని పల్లకిలో ఊరేగించారు. సాయి గీతాలను ఆలపిస్తూ భజనలు చేశారు. అనంతరం పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. – సాక్షి నెట్‌వర్క్



వైరాలో సాయిబాబా దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్



బోనకల్ : పూజలు నిర్వహిస్తున్న జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్



సత్తుపల్లిటౌన్: శ్రీషిర్డీ సాయి సేవా మందిర్‌లో..



ఏన్కూరులో..



ముదిగొండ: బాణాపురంలో..



కల్లూరు: సాయిబాబా మందిరంలో..



చింతకాని: పందిళ్లపల్లి ఊరిగింపులో పాల్గొన్న భక్తులు



సత్తుపల్లిరూరల్: కాకర్లపల్లి సాయి మందిరంలో..



ఎర్రుపాలెం: సాయినిలయంలో భక్తుల పూజలు



పెనుబల్లి: రాజసాయి మందిరంలో..



వేంసూరు: మర్లపాడు సాయిబాబా ఆలయంలో..

కోలాటంతో ఆరోగ్యం, ఏకాగ్రత



గురువు వీరభద్రరావును సన్మానిస్తున్న సభ్యులు

సత్తుపల్లి: మహిళలు కోలాటం నేర్చుకోవటం వల్ల శరీరానికి మంచి ఆరోగ్యం, ఆనందం ఏకాగ్రత లభిస్తాయని కోలాట గురువు కె.వీరభద్రరావు అన్నారు. పట్టణంలోని బైపాస్‌రోడ్‌లోని బృందావన కోలాట సభ్యులు సోమవారం కోలాట గురువు వీరభద్రరావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ మంగతాయారు, దొడ్డా రాధిక, గండ్ర జయ, రోజారాణి, శ్రీలత, ఉషా, పార్వతి, సరిత, ఇందు, అరవింద, అస్మా, సీత, మాధవి, సుభాషిణి, శ్రీదేవి పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత..



యోగా గురువులను సన్మానిస్తున్న దృశ్యం

సత్తుపల్లిటౌన్: యోగా సాధనతో మానసిక ప్రశాంతత.. ఆరోగ్యం లభిస్తుందని యోగా గురువు చల్లగుళ్ల అప్పారావు, రావి రాజరత్నాచారి అన్నారు. సత్తుపల్లి కళాభారతిలో సోమవారం శ్రీరామకృష్ణయోగా సమితి ఆధ్వర్యంలో 25 సంవత్సరాలుగా ఉచిత యోగా శిక్షణ ఇస్తున్న యోగా గురువులు అప్పారావు, రాజారత్నాచారిలను అభ్యాసకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేర్చుకున్న విద్యను పంచితేనే పెరుగుతుందన్నారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు దొడ్డా కృష్ణయ్య, భాస్కర్‌రావు, వెంకటేశ్వరరావు, నర్వేశ్వరరావు, జాన్సీరాణి, కుమారి, భార్గవి, ప్రమీలా, సుజాత, మణి, మృదుల పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ముగ్గురికి చోటు



శీలం కృష్ణారెడ్డి.



కాలసాని వెంకటనారాయణ

ఎర్రుపాలెం: మధిర మార్కెట్ కమిటీ పాలక మండలిలో ముగ్గురు బీఆర్ఎస్ నాయకులకు డైరెక్టర్లుగా స్థానం దక్కింది. బనిగండ్లపాడు గ్రామానికి చెందిన శీలం కృష్ణారెడ్డి(మాజీ), అయ్యవారిగూడెం గ్రామానికి చెందిన కాలసాని వెంకటనారాయణ, తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన తలపుల విజయ్ సోమవారం మధిర మార్కెట్ కమిటీ యార్డులో నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిని మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, ఎంపీపీ దేవరకొండ శిరీష, బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పంబి సాంబశివరావు, యన్నం శ్రీనివాసరెడ్డి, నాయకులు శీలం నరేందర్‌రెడ్డి, శీలం గోపాల్‌రెడ్డి తదితరులు అభినందించారు.

బాసర ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక



బాణాల గణేష్



సట్టు అనూష

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థి షేక్ నీలోఫర్ బాసరలోని ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు తెలిపారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నీలోఫర్ 10జీపీఏ సాధించింది.

చింతకాని: మండలంలోని పందిళ్లపల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన బాణాల గణేష్, సట్టు అనూష ఇద్దరు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికై నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరిత సోమవారం తెలిపారు. పదో తరగతిలో బాణాల గణేష్ 10, సట్టు అనూష 9.7 గ్రేడ్ పాయింట్లను సాధించినట్లు తెలిపారు. దీంతో విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, అభినందించారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న రామలింగేశ్వరరావు

తల్లాడ: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని కేంద్రంలో ప్రధాని మోదీ నిరూపించాడని బీజేపీ ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో సోమవారం ఆపతి వెంకటరామారావు అధ్యక్షతన జరిగిన మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులకు పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని విజయవంతంగా అమలు చేస్తుందన్నారు. ప్రతీ ఏటా రైతులకు రూ.50 వేలు సబ్సిడీగా అందిస్తుందని వివరించారు. ఖమ్మంలో బీజేపీపై రాహుల్ గాంధీ విమర్శలు చేయడాన్ని ఆయన ఖండించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాస్కర్ల వీర్రాజు, కర్రి సత్యనారాయణరాజు, గాదె కృష్ణారావు, వేముల వెంకట్రామయ్య, రైతులు పాల్గొన్నారు.

శ్రమకు తగిన వేతనం ఇవ్వాలి

కల్లూరు: ప్రైవేట్ స్కూళ్లలోని బస్సు డ్రైవర్లకు శ్రమకు తగిన వేతనం చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంకన్న, ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్‌కే లాల్‌మియాలు పేర్కొన్నారు. సోమవారం కల్లూరులో ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ల జనరల్‌బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వారి హక్కుల రక్షణ కోసం భారత కార్మిక సంఘాల సమైక్య ఆధ్వర్యంలో పోరాడతామన్నారు. సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఇఫ్టూ ఖమ్మం జిల్లా నాయకుడు శరత్, నాయకులు ఖమ్మంపాటి పుల్లారావు, పట్టణ కార్యదర్శి జె.మల్యాద్రి, శ్రీనివాసరెడ్డి, రామరాజు, నాగేశ్వరరావు, శ్రీను, రాజు, రవి పాల్గొన్నారు.

బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ



హన్సిత

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెంకు చెందిన ఎల్లంకి హన్సిత బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ కనబరిచింది. ఖమ్మంలో ఆదివారం జరిగిన పోటీల్లో అండర్ 13 సింగిల్స్, అండర్ 15 డబుల్స్‌లో విజేతగా నిలిచిన ఆమె అండర్ 13 సింగిల్స్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈఈసందర్భంగా హన్సితను ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, ఎస్ఐ సురేష్, ఎంపీడీఓ రవీంద్రరెడ్డితో పాటు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, కోటిరెడ్డి, రఘు, శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కొణిజర్ల ఎంపీపీ



ఎంపీపీ మధుకు కాంగ్రెస్ కండువా కప్పుతున్న పొంగులేటి

కొణిజర్ల: కొణిజర్ల ఎంపీపీ గోసు మధు సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా ఖమ్మంలో సోమవారం ఆయనకు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నమ్మి పార్టీలో చేరినట్లు తెలిపారు. మార్క్‌పెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, నాయకులు కోసూరి శ్రీను, కొనకంచి మోష, సురభి వెంకటప్పయ్య, ఎంపీటీసీ గుండ్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థినికి ఆర్థిక సాయం



విద్యార్థినికి నగదు అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వైరా: వైరా గ్రేట్ విజన్ లయన్స్‌క్లబ్ సభ్యుడు యనమద్ది శ్రీను, స్వాతిల వివాహ వార్షికోత్సవం సందర్భంగా బీటెక్ చదువుతున్న మండడపు ప్రవల్లికకు లయన్స్ విద్య ట్రస్టు ద్వారా రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో పీడీజీ డాక్టర్ కాపా మురళీ కృష్ణ, గ్రేటర్ విజన్ లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి, జీఎంటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు, ఆర్‌సీ లగడపాటి ప్రభాకర్‌రావు, గంగవరపు కిషన్‌రాయ్, రాంగోపాల్, గోపీ తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురిపై కేసు నమోదు

చింతకాని: మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో రాజకీయ పార్టీలు మారే విషయంలో పలువురి మధ్య సోమవారం స్వల్ప ఘర్షణ జరిగింది. ఈ సంఘటనపై రెండు కేసులు నమోదయ్యాయి. గుంటి శ్యామల ఫిర్యాదు మేరకు ముగ్గురిపై, కొప్పుల శాంతకుమారి ఫిర్యాదు మేరకు మరో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పాదిల వెంకన్న తెలిపారు.

విద్యాభివృద్ధి సాధించాలి

చింతకాని: ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యాభివృద్ధిని సాధించాలని రామకృష్ణాపురం ఎంపీటీసీ సభ్యుడు మార్గం కొరివీరమ్మ విద్యార్థులకు సూచించారు. మండలంలోని బస్వాపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను సోమవారం ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందించటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం అనేక మౌలిక వసతులను కల్పిస్తుందన్నారు. విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం ఎంపీటీసీ సభ్యురాలు విద్యార్థులకు ఉపకరణాలను అందించడంతో గ్రామపెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ రాసాల సాంబలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ..



కల్లూరురూరల్: విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

కల్లూరురూరల్: మండలంలోని కప్పలబంధం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, ఎస్ఎంసీ ప్రస్తుత, మాజీ చైర్మన్లు గద్దల సత్యం, తెళ్లూరి సురేష్‌లు రూ.6,000ల విలువ చేసే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, పలకలను సోమవారం వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నందిగామ ప్రసాద్, ఉపాధ్యాయులు రాంబాబు, ఆనంద్ బాబు, నాగమణి, భారతి, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

సంస్మరణ సభ

చింతకాని: ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.నర్సింహారావు సంస్మరణ సభను మండలంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో టీపీటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి మోదుగు శ్యాంసన్, మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్, టీపీటీఎఫ్ మండల కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానాంబకు ఘన నివాళి

తల్లాడ: మండలంలోని మల్లవరం గ్రామంలో అయినాల జ్ఞానాంబకు సోమవారం పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. సీపీఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు మాతృమూర్తి జ్ఞానాంబ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె దశదిన కర్మ సందర్భంగా పలువురు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసరావు, ఎంపీడీఓ రవీంద్రరెడ్డి, ఎంఈఓ దామోదర ప్రసాద్, సీపీఎం నాయకులు తాతా బాస్కర్‌రావు, శీలం సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

జీపీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి



ఎంపీడీఓ మహాలక్ష్మికి సమ్మె నోటీస్ అందజేస్తున్న జీపీ సిబ్బంది

పెనుబల్లి : గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని జీపీ సిబ్బంది డిమాండ్ చేశారు. సోమవారం పలు సమస్యలపై ఎంపీడీఓ కావూరి మహాలక్ష్మికి సమ్మె నోటీస్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని, బిల్‌కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, కనీస వేతనం రూ.19 వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కాశన రంగారావు, వి.ఇజ్రాయిల్, సీహెచ్.మారేశ్వరరావు, పి.సుధాకర్, ఆర్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పట్టాలు ఇవ్వాలి



మాట్లాడుతున్న చలమాల విఠల్‌రావు

పెనుబల్లి: మండలంలోని పెనుబల్లి సీపీఎం కార్యాలయంలో సోమవారం సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్‌రావు హాజరై పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో రోజు రోజుకు మతోన్మాదం పెరిగిపోతుందన్నారు. అటు కేంద్రంలో.. ఇటు రాష్ట్రంలో ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలను గాలికి వదిలేశారన్నారు. పోడు సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలని, పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, నాయకులు చలమాల నరసింహారావు, ఎస్‌కే రఫీ, కలకోట వెంకటేశ్వర్లు, నల్లమల అరుణ్‌ప్రతాప్, నాగమణి, పి.వెంకటేశ్వర్లు, ఎం.బాజీ తదితరులు పాల్గొన్నారు.